అమృతాంజనీవారి
త్రామరమంధు
Amrutanjan
RING WORM OINTMENT
అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము

319574

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 234 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 28-11-1957 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

ధరలను ఇప్పటి స్థాయిలోనైన స్థిరం చేయాలని ప్రయత్నం

బియ్యం తినేవారికి బియ్యంలోటు తప్పదు

అనావృష్టి ఫలితం: ఆహార పరిస్థితిపై జైన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 26 : ఆహార మంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ ఆహార పరిస్థితి గూర్చి చెప్పుతున్న దానినిబట్టి ప్రజలకుఅందులోముఖ్యంగా బియ్యం తినేవారికి ఏమీ సంతోషించ దగినది కలబడటం లేదు

ప్రపంచంలో గోధుమలకు సంబంధించినంతవరకు ఇబ్బంది ఏమీ కలబడదు. అమెరికా పబ్లిక్ లా 480 వనుసరించి గోధుమ దిగుమతికి విదేశీ వినిమయాన్ని బాడవలసిన అవసరంలేదు పోతే ఇక బియ్యం విషయంలో అవకాశాలు పరిమితంగానూ కొటకటగానూ వున్నాయి. విదేశీవినిమయం ఇబ్బందుల వలన భారతదేశం కోరుకోగినంతగా బియ్యాన్ని ఖరీదు చేయలేక పోవచ్చును. అని శ్రీ జైన్ చెప్పారు

ఆహార పరిస్థితిపై లోక్ సభ చర్చలో కల్పించుకొంటూ 1 లక్షా 70 వేల చదరపు మైళ్ళ ప్రాంతం అనావృష్టికి గురి అయిందని, ఈ ప్రాంతంలో ఎంత లేదన్నా 30 లక్షల నుండి 40 లక్షల టన్నుల బరువు ఆహార పంటలు అందులో ముఖ్యంగా వరిపంట నష్టం [illegible] అన్నారు.

అనావృష్టి ప్రాంతాలలో ప్రజల కొనుగోలు శక్తిని గూర్చి ఉద్యోగుల బృందం బయటి పరిశీలిస్తోంది అక్కడ జనానికి పనిపాటలు చూపించేందుకు అనేక పథకాలు పరిశీలనలో వున్నాయి. అడవుల విధ్వంసంవల్ల, తదితర కారణాలవలన వాతావరణ పరిస్థితులు మారుతూవున్న ఉత్తరప్రదేశ్ తూర్పు ప్రాంతాలలాంటి ప్రదేశాలలోని ప్రత్యేక సమస్యల పరిశీలనకు ఒక ప్రణాళిక సంఘాన్ని నియమించాలనుకుంటున్నాం పీటిపారుదల పథకాల పరిశీలనకుకూడా కొంతమంది నిపుణులను నియమించ దలచాం అని శ్రీ జైన్ ప్రకటించారు.

తిరువాంకూర్ చాలా ఎక్కువగా [illegible] అందులకా ప్రభుత్వ వ్యవసాయ విధానాలలోని లోపాలవలన దేశానికి పీటి పారుదల ప్రణాళికల ద్వారా సంభవించినంత లాభం సమకూరటం లేదనే విమర్శను వప్పుకుంటూ ప్రణాళికా బద్ధమైన ఆర్థిక విధానం లో ఇల్లాంటి సమస్యలు శాశ్వతప్పవన్నీ పైవాలాంటి దేశాలు కూడా ఇల్లాంటి చిక్కులను ఎదుర్కోవలసి వచ్చిందనీ శ్రీ జైన్ వాదించారు

డాక్టర్ రాంసుభాగ్ సింగ్ (కాంగ్రెసు-బీహారు) చర్చను ఉపక్రమించారు. చర్చలో పాల్గొన్న వారంతా ఆహారపరిస్థితి క్షీణించినందుకు ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించారు

ఆహారమంత్రి శ్రీ జైన్ ఇంకా ఇల్లా అన్నారు "ఎనిమిది కోట్ల జనం వుంటే 1 లక్షా 70 వేల చదరపు మైళ్ళ విస్తీర్ణంలో అనావృష్టివలన దెబ్బతగిలింది ఉత్పాయింపుగా సమ్మం 30 లక్షల నుండి 40 లక్షల టన్నులవరకు వుండవచ్చును ముఖ్యంగా వరి పంట దెబ్బతిన్నది. కష్టం చాలా తీవ్రమైంది అయినా అదృష్టవశాత్ ఈ పరిస్థితి మండి తెప్పరిలే అవకాశంవుంది ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలవద్ద గోధుమగాని బియ్యంగాని 10 లక్షల టన్నులకు పైగా నిల్వవుంది అందులో మూడులక్షలటన్నుల గోధుమ, మిగిలింది బియ్యం ఇదేగాక 15 లక్షల టన్నుల దిగుమతి కన్నా ఏర్పాట్లు జరిగాయి గోధుమ దిగుమతికి కెనడాతో ప్రభుత్వం కొంతవరకు చర్చించింది మరి కొన్ని ఇతర దేశాలనుండి కూడా గోధుమలను దిగుమతి చేయటానికి గల అవకాశాల అన్వేషణ జరుగుతోంది బియ్యం దేశ ఇబ్బందిగా వుంది కొన్ని దేశాలలో వున్నా తెప్పించటానికి విదేశీవినిమయం కొరకు ఒకటివుంది

అనావృష్టి ప్రాంతాలకు అక్కడ ప్రజలకు కావలసిన ఆహార ధాన్యాలను సరఫరాచేయగలమనే విశ్వాసం కావుంది అయితే బియ్యం సరఫరా విషయంలో ఖచ్చితంగా చెప్పలేకుండా వున్నాను

పంజాబ్ ఏర్పాట్లు ఇటీవల చాలా సరకు కొనుపడ్డాయి ఈ విషయంలో నిష్ఠుల్ల విమర్శనను గమనించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాను

ప్రణాళిక విజయం ఆహార పరిస్థితి మీద ఆధారపడి వుంది. మన తిండిని మనమే వుత్పత్తిచేసుకోవాలి ఆహార వ్యవసాయరంగం సమయానికి విలబడక పోతే ప్రణాళిక పనిచేక చిక్కులు వస్తాయి అసంగతి మాకు తెలుసును మేము మా ప్రయత్నం

(5 వ పేజీ చూడుడు)

వేతనాలు పెంచాలనే ఆందోళనను తట్టుకొనడానికి మార్గాన్వేషణ

ధరలు పెరిగే ప్రమాదం ఏర్పడిందని కేంద్రప్రభుత్వంచే గుర్తింపు: త్వరలో అధికారప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

న్యూఢిల్లీ నవంబరు 26 దేశంలోని ప్రస్తుత ధరలకు అంటిపెట్టుకొని ఉండే ఉద్దేశ్యంతో, ప్రభుత్వం, ఒక నూతన విధానాన్ని రూపొందించటంలో నిమగ్నమై ఉన్నది ఈ ధరలు యింకా పెరిగే ప్రమాదం ద్యోతకం అవుతున్నది' అదే విధంగా అవి పెరగటం అంటూ సంభవిస్తే, అధిక వేతనాల కోసం ఆందోళన బయలుదేరుతుంది అప్పుడు దీనివల్ల ధరలు నిర్ణయమై పోతాయి ఈ పరిస్థితుల్లో ద్రవ్యోల్బణాను నిరోధించటం కోసం, ఒక వర్గంవారు, ఉత్పత్తికి వేతనాల హెచ్చింపుకు ముడిపెట్టాలని కోరుతున్నారు ఈ విషయమై, త్వరలో అధికార ప్రకటన వెలువడుతుందని భావిస్తున్నారు

దశాంశమానం వాయిదా?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబర్ 2

ఏప్రిల్‌లో ప్రవేశపెట్టదలచిన దశాంశమానాల తూనికలు, కొలతలను కాలనిర్ణయం లేకుండా వాయిదా వేసినట్లు తెలుస్తున్నది

ఐసెన్‌హోవర్‌కు అస్వాస్థ్యం

మెదడులో రక్తం గడ్డకట్టి మాటపడిపోయినట్లు ప్రకటన

వాషింగ్టన్, నవంబరు 26 అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్‌కు మెదడులో రక్తం కారడంకట్టి, స్వల్పంగా మాట పడిపోయినట్లు వైట్ హౌస్ నేడు అధికారిత్యా ప్రకటించినది

"మెదడులో వామ పార్శ్వంలో ఉన్న మధ్య ధమని శాఖలు ఒక దానిలో రక్తం గడ్డకట్టిన"దని ఆ ప్రకటనలో ఉన్నది దానివల్ల స్వల్పంగా మాటపడిపోయినది

ఈ పరిస్థితిని పక్షవాతమని చెప్పడానికి వైద్యులు నిరాకరించారు.

"ఇది పక్షవాతమని చెప్పలేము స్వల్పంగా రక్తం గడ్డకట్టినదో లేక ధమని విరుగుకొని పోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడినదో వైద్యులకు ఇంతవరకు తెలియ"దని వైట్ హౌస్ సమాచార శాఖ ఉపకార్యదర్శిని శ్రీమతి అనీ విటన్ అన్నారు.

వైద్యుల ప్రకటన

తరువాతి అధ్యక్షుని పరిస్థితి గురించి వైద్యులు చేసిన ప్రకటనలో ఇలా ఉన్నది

"మెదడులో రక్త ప్రవాహం సంబంధించిన సూచనలు ఏమీలేవు ప్రస్తుత పరిస్థితి తీవ్రంగా లేదు ఇది తాత్కాలికమైన పరిస్థితి

"అయితే అధ్యక్షుడు కొంతకాలం వరకు విశ్రాంతి తీసుకోవలసి ఉన్నది చాల వారాలపాటు శరీరానికి ఏమాత్రం అలసట లేకుండా ఉండేవిధంగా పని చేయవలసి ఉన్నది

"త్వరలోనే అధ్యక్షుడు సంపూర్ణమైన స్వాస్థ్యం కోలుకోవడానికి వీలుంది ఉన్నది

"అధ్యక్షుని పరీక్షించి సలహా ఇవ్వడానికి ఇంకా వాడీశాస్త్ర అధ్యాపకులను ఈ వేళ రప్పించడం జరుగుతుంది

"మొదటి రాజకీయ స్వాగతం ఇవ్వడానికి అధ్యక్షుడు నిన్న వాషింగన్ విమానాశ్రయానికి వెళ్ళినప్పుడు చలి కుదుపు రావడం కూడా ఈ అస్వాస్థ్యానికి కారణమైనది"

పారిస్ ప్రయాణం రద్దు?

ఈ పరిస్థితి దృష్ట్యా ఉత్తర అట్లాంటిక్ సంధి రాజ్యాల అధి నేతల సమావేశంలో పాల్గొనడానికి శ్రీ ఐసెన్‌హోవర్ వచ్చే నెల పారిస్‌కు వెళ్ళే ఏర్పాటు రద్దు కావచ్చునని గోచరిస్తున్నది

శ్రీ ఐసెన్‌హోవర్ వయసు 67 సంవత్సరాలు, 1955 లో హృదయగతి నిరోధం ఏర్పడి ఆయనకు తీవ్రమైన అస్వాస్థ్యం కలిగినది తిరువాతి 1956లో చిన్న ప్రేవులలో అంతరాయం ఏర్పడితే దానిని తొలగించడానికి ఆయనకు శస్త్రచికిత్సచేశారు క్రిందటి జూన్ నెలలో జీర్ణసంబంధమైన వ్యాధి మూలంగా ఆయన మందం ఎక్కారు

ఈరోజు వైద్యులుచేసిన ప్రకటన అగ్యక్షుని వైద్యుడు మేజర్ జనరల్ వెరోవర్డ్ స్నైడర్ వాల్టర్ రీడ్ సదాతి బల ఆస్పత్రి అధిపతి మేజర్ జనరల్ తియోడార్ హీటన్‌ల సంతకాలతో వెలువడినది 1956 లో అధ్యక్షునికి శస్త్రచికిత్సచేసిన వైద్యుడు జనరల్ హీటన్

ఉపాధ్యక్షుని ప్రకటన

అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్ నేటిరాత్రి అధ్యక్షుని దర్శించి వైట్ హౌస్ విడిచివెళ్ళుతూ "నిర్ణయాలు జరపగలిగిన స్థితి అధ్యక్షునికి పూర్తిగా ఉన్న"దని చెప్పారు

అధ్యక్షుని అధికారాలు ఇతరులకు దత్తం చేసే విషయమై ఇంతవరకు ఆలోచించలేదని శ్రీ నిక్సన్ చెప్పారు సంప్రదాయం అనుసరిస్తే అధ్యక్షునికి సంపూర్ణ స్వాస్థ్యం చిక్కేవరకు మంత్రివర్గ సమావేశాలకు తానే అధ్యక్షుడి వహించవలసి ఉంటుందని కూడా ఆయన సూచించారు.

వాటాల వ్యాపారానికి దెబ్బ

అధ్యక్షునికి అస్వాస్థ్యం కలిగిన వార్త మూలంగా వాల్ స్ట్రీట్ లో వాణిజ్య సంస్థల వాటాల విలువ ఆకస్మికంగా పడిపోయినది ఫ్లాట్ ఎక్స్‌ఛేంజ్ మూసివేసే సమయానికి ముందు బ్రోకర్లు హడావిడిగా వాటాలు విక్రయించడం మొదలు పెట్టారు

బ్రిటన్‌లో విచారం

లండన్, నవంబరు 26 శ్రీ ఐసెన్‌హోవర్‌కు అస్వాస్థ్యం కలిగిన వార్త "మాకు చాల విచారం కలిగించిన" దని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు ఈ రోజున చెప్పారు అట్లాంటిక్ రాజ్యాల అధి నేతల సమావేశం విషయంలో ఎలాంటి మార్పులు వస్తాయో ఇప్పుడప్పుడే చెప్పడానికి వీలులేదని ఆయన అన్నారు

కలకత్తా మెయిల్ ప్రమాదం

5 గురి నిర్బంధం

కాశీ, నవంబరు 26 శనివారం రాత్రి జరిగిన కలకత్తా, బొంబాయి మెయిలు ప్రమాదం సందర్భంలో కాశీ పోలీసులు 5 గురిని నిర్బంధించారు. ఈ ప్రమాదంవల్ల 9 గురు చనిపోయారు 60 మందికి దెబ్బలు తగిలాయి

ఇగాత్ పురికి 12 మైళ్ళ దూరంలో ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఫిష్ ప్లేట్లు తీసి వేసినట్లు కనబడింది

నిర్బంధితులలో 5 గురు ప్రమాదం జరిగిన ప్రదేశానికి సమీపంలో మళ్ళా కవానియా గ్రామాలలోనివసిస్తున్నారు

కరెన్సీనిధి తగ్గింపుకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 26 లోకసభ ఇవ్వాళ భారత కరెన్సీనిధి ప్రమాణమును తగ్గిస్తూ ఆర్డినెన్సులో జారీ చేసిన అర్డినెన్సుస్థానే రిజర్వుబ్యాంకుద్వితీయ సవరణ)బిల్లును ఆమోదించారు.

ఈ బిల్లు పనుపరించి భారత కరెన్సీకి మద్దతుగా వుంచే నిల్వల బంగారు నాణేములు, బంగారం, విదేశీకరెన్సీల విలువ రెండువందలకోట్ల రూపాయలు, అందులో మళ్లా బంగారు నాణెములు, బంగారం విలువ 115 కోట్ల రూపాయలకు తగ్గకూడదని వుంది.

'ప్రభుత్వమే ఆహారధాన్యాల వ్యాపారం సాగించాలి'

న్యూఢిల్లీ, నవంబరు 26: ఆహార ధాన్యాల విచారణసంఘం సభ్యుడు శ్రీ తిరుమలరావు నేడు లోక్‌సభలో ప్రసంగిస్తూ, ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే కొనసాగించాలన్నారు రాష్ట్రాలు వ్యవసాయానికి ఈ ఆహారధాన్యాన్ని ఇవ్వవలసినదని, తీరు విచారం ప్రకటించారు. రాష్ట్రాల్లో వ్యవసాయ మంత్రులకు ప్రాముఖ్యం లేదనీ, వ్యవసాయోత్పత్తిని అధికం చేయటంలో ముఖ్యమంత్రులను బాధ్యులుగా చేయాలనీ శ్రీ తిరుమలరావు సూచించారు

నీటివనర్లు ఉన్నచోట అధికాహారోత్పత్తి

నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 26 వర్షాలపై ఆధారపడకుండా, నీటిపారుదల సౌకర్యాలు లభ్యమైన ప్రాంతాల్లో, ముందు అధికాహారోత్పత్తికి కృషిజరగాలని, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ రహస్య సమావేశంలో శ్రీ నెహ్రూ గట్టిగా చెప్పినట్లు తెలుస్తున్నది

"దేశంలో పారుతున్న మొత్తం 10 కోట్ల ఎకరాలకు, 550 లక్షల ఎకరాలకు మాత్రమే నీటి పారుదల సౌకర్యాలు ఏర్పాటై ఉన్నాయి. నీటి వనర్లుగల యీ ప్రదేశంలో ఉత్పత్తిపై లక్ష్యం ఉంచి కృషిసాగిస్తే, స్వల్ప కాలిక అవసరాలకు తగినంత ఆహార ధాన్యాలను పండించటానికి వీలుంటుంది, అని శ్రీ నెహ్రూ సూచించినట్లు తెలుస్తున్నది

దేశంలోని ఆహారపరిస్థితిపై, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో జరుగుతున్న చర్చ ఇంకా పూర్తికాలేదు. వీరు ముఖ్యంగా ఆహార మహాసభా సంఘ నివేదికను చర్చించినట్లు భావిస్తున్నారు

ఆహారధాన్యాల విషయమై ఆహార మహాసభా సంఘం సమర్పించిన నివేదిక బాగుందనీ, అన్ని అంశాలను సమగ్రంగా చర్చించారనీ, సమావేశంలో మాట్లాడిన కొందరు సభ్యులు తెలిపారు అయితే దేశంయొక్క తక్షణ అవసరాలను ముఖ్యంగా అనావృష్టి ప్రాంతాల అవసరాలను తీర్చటానికిగాను, అత్యవసర చర్యలద్వారా, ఆహారోత్పత్తిని పెంపొందించాలని వీరుకోరారు ఆహార పరిస్థితిపై, లోక్‌సభ గురువారంనాడు చర్చజరుగుతుంది

శ్రీ నెహ్రూ యింకా యీవిధంగా చెప్పారు "ప్రభుత్వం ఏమిచేసినప్పటికీ, లేక ఎలాంటి పథకాలను రూపొందించినప్పటికీ, చివరకు రైతే ధాన్యాన్ని పండిస్తాడు. ఆహార ధాన్యాల ఉత్పత్తి విషయమై, ప్రతి రైతుకు ఒక లక్ష్యాన్ని నిర్ణయించాలి ఆతనికి కావలసిన మంచి విత్తనాలు, ఎరువులు తదితర సహాయాన్ని అందరూ యివ్వాలి దీనికి గొప్ప పరిపాలనా సామర్థ్యం అవసరం

సమాజ అభివృద్ధిశాఖ అలాంటి సహాయం చేస్తున్నట్లయితే, ఎకరానికి పండే ఉత్పత్తిని అభివృద్ధి పరచటానికి ఎక్కువ దోహదంగా ఉంటుంది.

ఈ ఉత్పత్తి అన్ని దేశాలల్లోకంటె భారతదేశంలో తక్కువ, చైనాలో యీ రాబడి జాస్తి వచ్చే అయిదు సంవత్సరాల కాలంలో, చైనా, తన ఆహారోత్పత్తిని రెండువందల శాతానికి పైచిలుకు హెచ్చించాలని అనుకుంటున్నది. సాంద్ర వ్యవసాయంద్వారా ఒక నిర్ణీతకాలంలో, భారతదేశంకూడా యీ ఉత్పత్తిని 800, 400 శాతంవరకు పెంపొందించవచ్చునని, ప్రణాళికా సంఘం వ్యక్తం చేసింది భారతదేశంలో బాహుళ్య వ్యవసాయం జరుగుతుంటే, చైనాలో సాంద్ర వ్యవసాయం సాగుతున్నది చైనా, ఆయా ప్రాంతాలనుబట్టి, ఉత్పత్తి లక్ష్యాలను నిర్ణయించింది

రాష్ట్ర ప్రభుత్వాలు, అధికాహారోత్పత్తి విషయంలో, తన శ్రద్ధాసక్తులకు చూపలేదని, యింతకుముందు శ్రీ తిరుమలరావు చెప్పారు ఆయనతో ఏకీభవిస్తాను రాష్ట్రాలు ఆ విధంగా చేయవలసింది కనీసం యికముందైనా అట్లా చేయాలి అని ప్రధాన హెచ్చరించారు

ఉత్తర ప్రదేశ్ తూర్పు ప్రాంతం ఎడారిలాగా అయిపోయిందంటూ, దేశంలో అడవుల పెంపకానికి సంబంధించిన పథకాలకు అధిక ప్రాధాన్యాన్ని యివ్వాలని శ్రీ నెహ్రూ కోరారు

శ్రీశైలక్షేత్ర మార్గానికి ప్రారంభోత్సవం

ఆలయంవద్ద శ్రీయుతులు సూర్యనారాయణరావు, నిజలింగప్ప, సంజీవరెడ్డిగార్లకు పూర్ణకుంభంతో స్వాగతం



దోర్నాలవద్ద మార్గానికి శ్రీ సంజీవరెడ్డిచే ప్రారంభోత్సవం



దోర్నాలవద్ద మార్గం మొదట్లో నెలకొల్పిన వృషభధ్వజం

శ్రీశైలయాత్రికులకు అత్మకూరులో సత్రం

మైసూరు ముఖ్యమంత్రిచే ప్రవేశోత్సవం

అత్మకూరు, నవంబరు 25 శ్రీశైలక్షేత్ర యాత్రికుల సౌకర్యార్థం అత్మకూరులో శ్రీశైలక్షేత్ర సముద్ధరణ సంఘం అధ్యక్షులు నిర్మించిన సత్రానికి మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ప్రవేశోత్సవం జరిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికీ, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పకూ గ్రామస్థులు స్వాగతం చెప్పారు. పభకు శ్రీ జగద్గురు వారిక పండితారాధ్య శివాచార్య స్వాములవారు అధ్యక్షతవహించారు ఇంతవరకూ మాదిరిగా ఏడాదికి ఏ ఒకటి రెండు పార్లోకాక, రోజూ శ్రీశైలక్షేత్రానికి యాత్రికులు రావడానికి ఇటువంటి సత్రాలు ఉపయోగపడతవని. శ్రీ నిజలింగప్ప అన్నారు.

గిరిజన సంక్షేమం

సంఘ సంక్షేమశాఖకు బాధ్యత వప్పగింత

హైదరాబాదు, నవంబరు 26 : గిరిజన ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమము, యీ దిసుక గిరిజన సంక్షేమ పథకాలు అమలు, ఇకనుంచీ సంఘ సంక్షేమం, కార్మికశాఖ చూడాలని ప్రభుత్వం ఆదేశించింది పథకాలను అమలు జరపడంలో ఎక్కువ సమన్వయం ఉండేట్లు చూడాలని తమ యోచనాటు చేశారు.

అపథకాలు ఇవి

అరకులోయలో పాట్టి పిండి శక్తి పండించడం

చింతపల్లి సూడెం ప్రాంతాలలో పండ్లతోటలకు వచ్చే చీడల పరిశోధన

అరకు లోయ లో వ్యవసాయ క్షేత్రము, పండ్లతోట యేర్పాటు చేయడం

సుకరియా నిరోధకృషి నిధి నిత్తనాలకు ఒక క్షేత్రం యేర్పాటు చేయడం

అరకులోయలో, పట్టు ప్రదర్శన క్షేత్రం నెలకొల్పడం

ఆంధ్రప్రదేశ్ పోలీసుల కోర్కెలు

హైదరాబాదు, నవంబరు 26:— ఆంధ్రప్రదేశ్ పోలీసుల కోర్కెలు ఇవ పరి మొదటి వారంలోగా ప్రభుత్వం తీర్చకపోతే, జనవరి 26 నుంచి ప్రాయోపవేశం మొదలు పెడతామని, ఆంధ్రప్రదేశ్ పోలీసు సంఘం అధ్యక్షుడు శ్రీ టి అమృతరావు ఇవాళ వల్లడించారు.

తమ సంఘాన్ని ప్రభుత్వం గుర్తించాలి అన్నది పోలీసుల కోర్కెలలో ఒకటి

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ

డిసెంబరులో ప్రారంభోత్సవం

హైదరాబాదు, నవంబరు 26 ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ప్రారంభోత్సవం డిసెంబరు మూడవ తేదీ శుక్రవారంలో జరుగుతుందని తెలుస్తోంది.

హైదరాబాదు సంగీత నాటక అకాడమీని పునర్నిర్మించి ఇటీవలనే తన అకాడమీని ఏర్పాటు చేశారు విద్యార్థులు ఇందులకు సంబంధించిన వివరాలను దూరాలిస్తున్నారు.

కాకినాడ కళ్ళా

గ్రామోద్యోగుల సంఘం

కాకినాడ : నవంబరు 24 : కళ్ళాలోని గ్రామోద్యోగులు నిన్న జిల్లా గ్రామోద్యోగి సంఘ కార్యదర్శి అధ్యక్షతన సమావేశమై కడప సంఘానికి శ్రీ కొండపాలెం అధ్యక్షులుగానూ, శ్రీ ఎం విజయరామమూర్తిని కార్యదర్శిగానూ ఎన్నుకున్నారు.

స్టాకువద్ద లభించును

మిర్ స్టీల్ స్విచ్ ఫ్యూజ్, బక్-బార్లు, స్విచ్ బోర్డు తయారు చేయుటకు దిగిన్ బ్యూషన్ బోర్డులు, మా వద్ద లభించును

వివరములకు :

M/s Madras Engineering Agencies Private Ltd
11 Linghi Chetty St., Madras 1

విజయవాడ సబ్ కోర్టులో

M A os. 46/57

వాది : K V Narasimha Raju
ప్రతివాదులు: ఇబుకిర్పర్సు, మద్రాసు
represented by its proprietor
Sri P Subba Rao and others

పై నంబరు కాజాలో 1 వ ప్రతివాది కోటేశు నిమిత్తం 30-11-57 న రేదీ కాజాలా చేయబడిన. ఎక్కడ అమ్మకములన్ను రెండవ కాలంవారీగా మరల 11 గంటలకు పై కోర్టువారి రెండవ కోటలో అమ్మ నిమిత్తం.

విశేషాంశ నిర్ధారణలో విక్రయం వస్తుందని చెప్పగ. విశేష వివరాలలో మాత్రం అనేక మార్పులు జరుగుతాయి కార్మిక ప్రభుత్వం కాబట్టి పెట్టుబడిదారులలో సంబంధం కలవి అనేక ప్రభావాలలోనూ కొంతమంది అని గార్డన్ వాకర్ చెప్పారు.

కమ్యూనిస్టు నిర్మాణం అధికారంలోకి రావటానికి ఎంతోకాలంలేదు సంవత్సరం లేదా రెండేళ్ళు సాధారణ ఎన్నికలు జరిగితే కార్మికపక్షం జయించి మళ్లీ కార్మిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది" అని గార్డన్ వాకర్ చెప్పారు.

అలాగే మూడవ కార్మిక ప్రభుత్వంలో బ్రిటిష్ విదేశీ నీతిలో చెప్పదగ్గ పేరూ తుండగపోవచ్చునని వారి మాటలు స్వాతంత్ర్యాలను సమర్థించే విధంగా మాత్రం ఉండగలదని అయన అన్నారు.

బ్రిటన్‌లో మళ్ళా కార్మిక ప్రభుత్వం

గార్డన్ వాకర్ అభిప్రాయం

మదరాసు, నవంబరు 26 : బ్రిటిష్ పార్లమెంటు కార్మికపక్షం సభ్యుడు శ్రీ పి జి గార్డన్ వాకర్ ఒకటి రెండేళ్ళలో బ్రిటన్‌లో కార్మిక ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు.

శ్రీ గార్డన్ వాకర్ కామన్‌వెల్త్ పార్లమెంటరీ సహకారసభ బ్రిటిష్ పార్లమెంటు ప్రతినిధిగా కొలంబోనుంచి ఇవ్వాళ ఇక్కడికి వచ్చారు కామన్ వెల్త్ పార్లమెంటరీ సహకారసభ వచ్చే నెలా రంగూన్‌లో న్యూఢిల్లీలో జరుగుతుంది

మళ్లా మేము అధికారంలోకి రావటానికి ఎంతోకాలంలేదు సంవత్సరం లేదా రెండేళ్ళు సాధారణ ఎన్నికలు జరిగితే కార్మికపక్షం జయించి మళ్లీ కార్మిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది" అని గార్డన్ వాకర్ చెప్పారు.

అలాగే మూడవ కార్మిక ప్రభుత్వంలో బ్రిటిష్ విదేశీ నీతిలో చెప్పదగ్గ పేరూ తుండగపోవచ్చునని వారి మాటలు స్వాతంత్ర్యాలను సమర్థించే విధంగా మాత్రం ఉండగలదని అయన అన్నారు.

విశేషాంశ నిర్ధారణలో విక్రయం వస్తుందని చెప్పగ. విశేష వివరాలలో మాత్రం అనేక మార్పులు జరుగుతాయి కార్మిక ప్రభుత్వం కామన్‌వెల్త్‌లోని అతియా దేశాభ్యుదయలో సంబంధం కలవి విశేషనీతి ప్రధానాంశంగా కొనసాగుతుంది" అని గార్డన్ వాకర్ చెప్పారు.

కమ్యూనిస్టు నిర్మాణం మధ్యప్రాచ్య సమస్యలు పరిష్కారం గానటి శ్రీ కామన్ చెప్పిన మాటలో నేను ఏకీభవిస్తాను కామన్ అన్న విధంగా మధ్య ప్రాచ్యం చిక్కులు తేలిగ్గా పరిష్కారమయ్యేవి గావు. పిట్స్‌బర్గ్ మీటింగు ఇప్పుడు జరిగితే అమెరికా దేశప్రభుత్వం కామన్‌వెల్త్‌లోని అతియా దేశప్రభుత్వం



ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తిరుపతి దేవాలయంలో-దేవస్థానం నిర్వహణాధికారి సి అన్నారావు, పేష్కార్ దేవరాజు, శ్రీ వెంగల్వరాయ శాయుడు ప్రభృతులు.



సోషలిస్టు సమాజ స్థాపనకు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న కృషి

కర్నూలు జిల్లా రాజకీయ మహాసభలో నిజలింగప్ప, సంజీవరెడ్డి వివరణలు

హైదరాబాదు, నవంబరు 26: అనర్గళోపన్యాసకుడు శ్రీ సంజీవరెడ్డి శాయకత్వాన ఆంధ్ర ప్రజానీకము మంచి ప్రభుత్వాన్ని సంపాదించుకున్నందుకు వారిని అభినందిస్తున్నాను. ఆశించిన జాతీయత, అతి క్రియాశీలంగానే ఆంధ్రుల మనోరథాన్ని వారు తీర్చ గలుగుతున్నారు. ప్రత్యక్షమున్న రాష్ట్రపు ముఖ్యమంత్రిగా ఆంధ్ర ప్రదేశ్ సాధిస్తున్న అభ్యుదయాన్ని జాగ్రత్తగా పరిశీలించిన మీదట, ఆంధ్రరాష్ట్రము శ్రీ సంజీవరెడ్డి శాయకత్వాన త్వరితముగా సవ్యవస్థితమైన సంపద భాగ్యములతో తులతూగగలదని నాకు విశ్వాస మేర్పడింది. అదే మీ శేష్యము తెలియ జేస్తున్నాను" అని మెదూరుముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప పాయంత్రము కర్నూలుజిల్లా రాక్కాపురంలోజరిగిన జిల్లారాజకీయ మహాసభను ప్రారంభిస్తూ చెప్పారు.

సభకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి. ఆంధ్రప్రజల అదరాభిమానాలకు కృతజ్ఞత చెల్లించారు స్థానిక పరిపాలనాశాఖామంత్రి శ్రీ కోనా బ్రహ్మానందరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. శ్రీ పిడతల రంగారెడ్డి, శాయపులకు స్వాగత మిచ్చారు. ఈ సభకు జిల్లా అంతటి నుంచి దాదాపు 20 వేల మంది హాజరైనారు.

మహాసభ ప్రారంభిస్తూ మెదూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ఇలా చెప్పారు.

"ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్రంలో సాధిస్తున్న అభివృద్ధిని, జాలి పర్యటనలో స్వయంగా చూచి ఎంతో సంతోషిస్తున్నాను. పురాణ ప్రసిద్ధమైన శ్రీశైలానికి వేసిన రస్తా నిన్ననే ప్రారంభమైంది. అందువల్ల శ్రీశైలేశుని ఆశీస్సులు మీకందరికీ పుష్కలంగా ఉన్నాయి. ఈ పర్యటనలో నా రెండు ఆంధ్ర ప్రజలు చూపిన ఆదరాభిమానాలకు నేను ఎన్నటికీ మరచ లేను. ఆంధ్రులు అంటే నాకు మొదటినుంచీ మక్కువ. ఎక్కువ ఈ రాష్ట్రంలో, ఆంధ్రులు అంటే నాకు ఉన్న ప్రేమ ఇనుమడించింది.

ఈ దేశములో ప్రజల సైతన్య వంతులై, పరిపాలనను చక్కగా అర్థము చేసుకుంటేగాని, ప్రజాస్వామ్యము జయప్రదముగాదు.

"1957 వ సంవత్సరము చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపదగినది. వంద ఏళ్ళ క్రితము మన పూర్వులు బ్రిటిష్ సామ్రాజ్యవాదులపైయుద్ధంసాగించారు. ప్రపంచ మహాపురుషులలో ఒకరైన మహాత్మాగాంధీ 80 యేళ్లపాటు జాయకత్వం వహించి స్వరాజ్య సమరాన్ని పడిపాటు సత్యాగ్రహపు మార్గంలో అపూర్వమైన విజయాన్ని మనం సాధించాము. కాంగ్రెసు పక్షానికి స్వరాజ్యాన్ని సిద్ధించి నాడు వెళ్ళిపోయారు. ఆనాడు దేశాన్ని పాలించ దానికి కాంగ్రెసు తప్ప వేరే రాజకీయ పక్షము సమర్థమైనది లేదు. ఆనాటి కాదు, ఈనాటి పరిస్థితి కూడా అంతే."

అర్హత నిరూపించుకోవాలి

"ప్రజల విశ్వాసానికి మనం అర్హులమని, మన కార్యక్రమాల ద్వారా నిరూపించుకోవలసి ఉన్నది. స్వరాజ్యము వచ్చిన తరువాత కష్టపడి మూడేళ్లలో రాజ్యాంగం తయారు చేసుకున్నాము. పెద్ద ఎత్తున ఎన్నికలు నిర్వహించాము. ప్రజలు కాంగ్రెసు అండనున్నామని మళ్ళీ రుజువు చేశారు.

10 మాసాల్లోనే 100 ఏళ్ల అభివృద్ధి

ఖాసా ప్రాతిపదికపై రాష్ట్రాలను పునర్నిర్మాణము చేసుకున్నాము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాధినేతగా శ్రీ సంజీవరెడ్డి పందవేళ్ళలో పాధించనటు వంటి అభివృద్ధి పదిపెల్లలో సాధించారు. నూటఇరవై కోట్లు పెట్టి, కేంద్ర ప్రభుత్వ సహాయంతో నిర్మిస్తున్న నాగార్జున సాగర్ వల్ల 85 లక్షల ఎకరాలను క్షేత్రమవుతుంది. ఇంకో 10 సంవత్సరాలలో మనకు బడిన ప్రాంతాలన్నీ ఎంతో సుందరమైన రాగలవు. విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు ఎన్నో యేర్పాటు చేసుకున్నాము. పెద్ద, చిన్న పరిశ్రమలను వృద్ధి చేసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాలు కూడా, ఆంధ్రలో వలెనే అభివృద్ధికి కృషిచేస్తున్నాయి. శ్రీ సంజీవరెడ్డి వారి సహచరులు చేస్తున్న కృషిని నేను అభినందిస్తున్నాను."

సంస్థానాల విలీనం

"సంస్థానాధిపతులకు స్వకీయ ప్రివీ పర్సు సంస్థానాలను రాష్ట్రాలలో విలీనము చేశాము. ఆ సంస్థానాధిపతి ఇప్పుడు గవర్నరు కావాలంటే, మీరు ఎన్నుకున్న రాష్ట్రపతి నియమించవలసిందే. ఇది చాలా ప్రధానమైన పరిణామం. ఇక్కడ కంభంచెరువు కృష్ణదేవరాయల వంశానికి చెందిన స్త్రీ, నిర్మాణం చేయించి ఎందరికో జీవనాధారము కల్పించింది. పురుషులకన్నా స్త్రీలు తెలివైనవారని నా ప్రాణి పంచవర్ష ప్రణాళిక ద్వారా మనం ఇప్పుడు ఎన్నో చెరువులు బాగుచేసుకుంటున్నాము. సాంఘికముగా అధికముగా రాజకీయముగా మనము ఎంతో అభివృద్ధి సాధించాము."

"రైతులకోసం, గ్రామాల అభ్యుదయంకోసం కాంగ్రెసు ఎంతో పాటుపడుతున్నది. కాంగ్రెసు దేశానికి సేవ చేయటం లేదని, రాజకీయ పక్షాల కల్లబొల్లిమాటలు మీరు నమ్మకండి. అల్లకల్లోలాన్ని దేశంలో సృష్టించడమే వాళ్ళలక్ష్యం."

"భూమి సంస్కరణలను కాంగ్రెసు ప్రభుత్వాలు రెస్తున్నాయి దున్నేవాడికే భూమి అనే శాసనాలు రెస్తున్నారు పరిశ్రమలు జాతీయం అవుతున్నాయి.

"తన దేశంలో ఎక్కడఉన్నా మనం భారతీయులమే. భారతదేశ అభివృద్ధికి మనము అంతా కలసి పనిచేయాలి. ఆంధ్రకు ఎన్ని పార్టు నీలుఅయితే అన్ని పార్టు కావాలని నాకు అభిలాషగా ఉంది. శ్రీ సంజీవరెడ్డి వారి స్నేహితులుకూడా, మా దగ్గరకువచ్చి, కొన్ని ఆస్తి పనకాలు చెప్పాలి. నేను మీవాడను మీరు నా వారు. మీకు ధన్యవాదాలు."

ఆంధ్రప్రభుత్వ కృషి. ముఖ్యమంత్రి వివరణ

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇలా చెప్పారు.

"నేను ఆరువేళ్లగా మీవూరువారాపోవడం నా అపరాధము. కార్యభారము వల్ల సందర్శ పడలేదు. మనకు మీరు, కరువుకాటకాలతో అల్లాడుతున్నప్పుడు మీ యోగక్షేమాలు విచారించటానికి, మిత్రులు వెంకటరావు, సత్యనారాయణ రాజు, రంగారెడ్డిగార్లతో కలసిఅప్పుడు వచ్చాను. ఆపదలో ఆదుకున్న వారే నిజమైన ఆప్తులు. మీకు వర్షాలు లేక కష్టాలు వచ్చాయి. అందుకు కాంగ్రెసు కారణము కాదు. అయినా, మీ అన్న వస్త్రాల సమస్యలను, మేము తృప్తికరంగా పరిష్కరించి లేదు అని 52 లో మీరు సమ్మెల్ని ఓడించారు. మరే ఆశతను మేము సహించాము. అప్పుడు శ్రీ నెహ్రూను ఇక్కడికి రప్పించి, రాజగోపాలాచారి ప్రభుత్వమును తన సహాయము చేయించి, మీ కష్టాలలో చేరినవెంటనే ఆదుకున్నాము. ఏమైతే ఏమి, ఆంధ్రరాష్ట్రమున నే తప్ప, మనకు వేరు ఆశ లేదు అనుకున్నాము. కర్నూలులో రాజధాని పెట్టుకొని ప్రజలకు ఎన్నో మేలైన పనులు చేశాము. నీటి పారుదల ప్రాజెక్టులు, విద్యుచ్ఛక్తి పథకాలు, ఆయకట్టు జరిపాము. వంకటేశ్వర విశ్వవిద్యాలయము స్థాపించాము. నీటి పారుదల అనవసరము. ప్రజలకు మేము చేయవలసిన పనులు చేలకొలదీ ఉన్నాయి. మేము చేసినవి చాలా స్వల్పం."

"ఏ గ్రామం వెళ్ళినా మా కు ప్రాజెక్టు ఇవ్వండి, విద్యుచ్ఛక్తి ఇవ్వండి, బడి పెట్టిండండి, ఆసుపత్రి ఇవ్వండి అని అడుగుతూంటే నిజముగా మాకు కష్టి విచారము వేస్తుంది. దీనికి ధనాభావమే కారణం. పరిస్థితులు ఎల్లప్పుడు ఇలాగే ఉండవు. కరువు కాటకాలు క్రమంగా తగ్గాలి."

మార్కాపురానికి నాగార్జున సాగర్‌కాల్వ

"మీరు వన్నుము ఖ్యమంత్రిని చేశారు. రాజ్యంచేయడానికి అధికారం ఇచ్చారు. నేనూ మీలాంటి రైతుకే కుటుంబంగా ఆంధ్ర రాష్ట్రము మనకు ప్రసాదించిన కీర్తి మా నుండలవారు లక్ష దక్కింది. తుంగభద్రప్రాజెక్టు నిర్మాణంలోనూ, నాగార్జున సాగర్ పూర్తి అవుటలోనూ ఆంధ్రప్రదేశం స్వయంగా సమృద్ధం కాగలదు.

విద్యారంగమున గొప్ప అభివృద్ధిని సాధించాం. రాయలసీమ ప్రాంతమున వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, కోస్తా జిల్లా విద్యార్థులకు ఆంధ్రవిశ్వవిద్యాలయం రాజధాని నగరమున ఉస్మానియా విశ్వవిద్యాలయం మనకు పుండుట మన అదృష్టం. వైద్యవిద్యార్థుల సౌకర్యార్థం, కర్నూలు, గుంటూరు, వాల్తేరు, హైదరాబాదులలో చక్కటి వైద్యకళాశాలలు పనిచేస్తున్నాయి. అదే విధంగా ఇంజనీరింగ్ విద్యాసౌకర్యాలు, పాలిటెక్నిక్ కళాశాలలతదితర సాంకేతిక విద్యాసౌకర్యాలు వృద్ధిచేసుకొనే కృషి జరుగుతున్నది. రాష్ట్రావసరాలకు పరిపడుపరిశ్రమలు నెడురాష్ట్రమునలేవు. వీటిని కలకాలపట్ట ప్రభుత్వం కృషిసల్పుచుండుటయేగాక వ్యక్తులకు తగుప్రోత్సాహం ఇచ్చుటకు సిద్ధంగావుంది. ద్వితీయ ప్రణాళిక ముగిసేసరికి మనరాష్ట్రంలో స్పష్టంగా పరిణామాలు దృగ్గోచరం కాగలవు.

మనదేశచరిత్రలో ఆవడి కాంగ్రెసు ప్రముఖస్థానం వహించింది. సామ్యవాద వ్యవస్థను ప్రజాస్వామ్య పద్ధతుల వల్ల రూపొందించుకొనుటయే మనకర్తవ్యం. ఈ మహత్తర బాధ్యతను నిర్వర్తించుటలోనే దేశ భవితవ్యం ఆధారపడివుంది. అదృష్టవశాత్ ప్రపంచ నాయకుడు శ్రీ నెహ్రూ భారత ప్రభుత్వ అధినేతగా, విజయసారథిగా పాంచగలుట మన అదృష్టం. అతనికి తెగిన అనుచరులుగా మన తీయారు కావలసివుంది. మన ప్రధాన కృషిపైన దేశభవితవ్యం ఆధారపడివుంది. దానిపై భద్రతకూడా ఆధారపడివుంది. ఈ విజయసమరంలో సైతన్య వంతులుగా మీ భాగస్వామ్యమును దేశం కోరుతున్నది. అదే నేటి కాంగ్రెసు సంస్థ శంఖారావం. పదుములు లిగించి ఆడుగులో ఆడుగు వేస్తూ ముందుకు పురోగమించుటయే మన కర్తవ్యం.

సమాజానికి స్వామి నారాయణానంద, కందుల ఓబులరెడ్డి, ఉస్మాన్ అలీఖాన్, యస్ వెంకటయ్య, ఇ అయ్యనపురెడ్డి, సి పి తిమ్మారెడ్డి, నిడదవోలు వెంకటసుబ్బయ్య, పెంకేశంటే వెంకట సుబ్బయ్య, చేగిరెడ్డి బాలిరెడ్డి, విజయ భాస్కరరెడ్డి, ఆర్ నారపరెడ్డి, కె సి రంగారెడ్డి, ఎస్ నాగప్ప ప్రభృతులు పోటీపడ్డారు.

సమాజానికి పూర్వం పుష్పమాలలతో అలంకరించిన రథంపై నాయకులను ప్రజలు ఊరేగించారు. సమాజ మనకు పూర్వం ముఖ్యమంత్రి గడియాన్ ప్రధానితి, స్థానికపాలన మంత్రి నిజాన్ అందిరానికి ప్రారంభోత్సవం చేశారు.

న్యూఢిల్లీ, నవంబరు 26: వ్యాపార సంస్థల నిర్వహించే పరిశ్రమలకు, మధ్య కాలపు వాయిదా ఋణాలు ఇచ్చేందుకు, ప్రభుత్వం ఒక సంస్థను యేర్పాటు చేయదలచిందని, ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ భగత్ చెప్పారు.

శ్రీ మొరార్జీ ప్రశ్నకు జవాబు ఆలోచిస్తూ, ఈ సంస్థ త్వరలోనే రిజిస్టరు చేయబడుతుందని శ్రీ భగత్ తెలియజేశారు.

రెడ్‌క్రాస్ సంఘానికి అసాధ్యం లేదు

గుంటూరు, నవంబరు 23: "రెడ్‌క్రాస్ సంఘం చెయ్యలేని పని అనేది లేదు. అయితే చందాలు వెళ్లించే పభ్యులకంటే సేవా వృత్తితో, సమర్థితోత్సాహంతో పని చేసే కార్యకర్తలు కావాలి" అని రెడ్‌క్రాస్ వారోత్సవాలను ప్రారంభిస్తూ గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎస్ ఆర్ - పాయ్ అన్నారు.

పుష్కరమైన ఆహారం, తదితర ప్రయోజనాత్మక వస్తు ప్రదర్శన మొదలైన యీ ఉత్సవాల సందర్భంలో ఏర్పాటైంది రెడ్‌క్రాస్ సంఘ కార్యకలాపాల నివేదికను కార్యదర్శి డాక్టరు సి రామదాసు చదివారు.

మిగతా జిల్లాల రెడ్‌క్రాస్ సంఘాలన్నింటికంటే గుంటూరుజిల్లా రెడ్‌క్రాస్ సంఘం ప్రశంసనీయంగా పని చేసిందని జిల్లాకలెక్టరు శ్రీ పాయ్ ప్రశంసించి ఇట్లా అన్నారు "ఇద్దరు వ్యక్తులు ఇక్కడినుంచి వేరే చోటికి వెళ్ళిన కారణాన పాలనపరమైన శాఖలు రెండింటినీ చూసి చేయవలసిరావడం విచారకరం. ఇటువంటి సంస్థలు వ్యక్తులపై ముఖ్యంగా ఉద్యోగులు-వారి భార్యలపై-ఆధారపడరాదు. వాటంతట అవి పనిచెయ్యాలి. యీ సంస్థలను బాగా నిర్వహించడానికి చాలినంత మంది కార్యకర్తలను సమకూర్చుకోడం అతి ప్రధానం. డబ్బూ, కార్యకర్తలూ కావాలి. ఎంత డబ్బున్నా మంచి కార్యకర్తలు లేకపోతే ప్రయోజనంలేదు. కార్యక్రమాలలో పాల్గొనవలసిన అవసరాన్ని కొందరుమంది కర్తవ్యం చెప్పడానికి ఈ ఉత్సవాలలో ప్రయత్నిస్తే బాగుంటుంది. ఒంగోలులో ఇటీవల చిన్నపిల్లల మందులో గాయపడిన ఒకరిని బ్రతికించడానికి రక్తం కావలసి వచ్చింది. చాలా కష్టపడి రక్తం దానం చేసే ఒక వ్యక్తిని సంపాదించారు. లేకపోతే గుంటూరు ఆసుపత్రినుంచి రక్తం తీసుకు వెళ్లవలసి వచ్చేది. అది చాలా ప్రయాసతో పని. నెల్లూరు జిల్లాలోని వరద బాధితులకు కూడా ఈ జిల్లా రెడ్‌క్రాస్ సంఘం కొంత సహాయపడవచ్చు."

టెండరు నోటీసు

మద్రాసు ప్రభుత్వము వారికి 1958-59 సంవత్సరంకు కావలసిన స్టేషనరీ సామగ్రి సప్లయి చేయుటకు టెండర్లు

1958-59 సంవత్సరంలో మద్రాసు ప్రభుత్వమువారికి అవసరమైన క్రింద వివరించిన స్టేషనరీ సామగ్రి సప్లయిచేయుటకు సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ అండ్ ప్రింటింగు, మింట్ బిల్డింగ్స్, మద్రాసు-1 వారి ఆఫీసువందు యీక్రింది విధముగా దాఖలు చేసికొనబడును.

గ్రూప్	సామగ్రి వివరము	టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేది
ఎ	డ్రాయింగ్ పరికరములు	1957 డిసెంబరు 30 వ తేది
బి	పైప్ రైటర్లకు, డూప్లికేటర్లకు కావలసిన సామగ్రి	
సి	కాగితములు వగైరాలు (చిన్నకాగితములు కాగితాలు, పంచి ప్లయిస్, పిన్నులు వగైరాలు	
డి.	వ్రాత పరికరములు	1957 డిసెంబరు 30 వ తేది
ఇ	చిల్లర సామగ్రి	
ఎఫ్.	పీరాలు	

కావలసిన యితర వివరములు, కంట్రోలర్, ఆఫ్ స్టేషనరీ & ప్రింటింగ్, మింట్ బిల్డింగ్స్, మద్రాసు 1 వారి ఆఫీసు నుండి పొందవచ్చును.

ఎస్ కృష్ణస్వామి,
కంట్రోలర్.

మీకు అత్యధిక వాణ్యమైన

అల్లి అయితే వి బెల్టు వ్యాపారస్తులు వద్దనుండి

గ్రీవ్స్ కాటన్ అండ్ క్రాంప్టన్ పార్కిన్‌సన్ ప్రైవేట్ లిమిటెడ్

19, నెల్సన్ లైన్ బీచ్, పోస్టు బాక్సు 100 మదరాసు-1.

కథారచనలో పోటీ: రచయితలకు సదవకాశం

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

సంక్రాంతి సంచికలో ప్రచురణకు

[15-1-1958]

"చంద్రలోక యాత్ర"

అనే విషయం ఆధారంగా తీసుకొని ఆ లోకంలోని ఊహామాత్రమైన చిత్ర విచిత్రానుభవాలను వర్ణించే

ఉత్తమ కథకు

రు 50 లు బహుమానం

రచన వారపత్రికలో నాల్గుపేజీలకు తగ్గకుండా, ఆరుపేజీలకు మించకుండా వుండాలి

రచనలు మా కార్యాలయానికి డిసెంబరు 20 లోగా చేరాలి.

తరువాత వంపేవాటిని పోటీకి స్వీకరించము

గంటల పంచాంగం

తేదీలు నం॥ మార్గశిర శు॥ సప్తమి 1957 నం॥ నవంబరు 28 గురువారం
సూ॥ సప్తమి 25-16 ప॥ 22-38
వర్జ్యం లేదు
సూ॥ అష్టమి నవంబరు 29 శుక్రవారం
సూ॥ అష్టమి రా॥ 1-44 ప॥ రా॥ 1-38
వర్జ్యం 6-48 ఉ॥ 8-31 వ॥

ఆంధ్రపత్రిక

ఒక రోజుకి మించకుండా
నవరత్న ఉత్పత్తులు నవ మహత్యాన్ని కగు ఆ
కొరకుకు మరి నేడుపునకి
కొనుటకు నవరత్నపత్రికలు కొన్నిక
(మహాభారతము)

తేదీలు నం॥ మార్గశిర శు॥ సప్తమి
గురువారం

బియ్యం కొరత

కేంద్ర ప్రభుత్వ ఆహార విభాగం దేశానవరాలను తీర్చగలదిగా లేదని మరొకసారి స్పష్టమైంది. కేంద్ర ఆహార, వ్యవసాయశాఖా మంత్రి, ఉపమంత్రులు తరచు దేశాటన చేస్తున్నప్పటికీ వీరిలో ఎవరికీ దేశఆహార సమస్య అంతుపట్టినట్లులేదు. ఆహార ధాన్యాల విచారణసంఘం సిఫార్సులను అంజనా కేంద్రప్రభుత్వఆహార, వ్యవసాయశాఖవారు పూర్తిగా ఆమోదించినట్లు కన్పించడులో సభలో శ్రీరామ్‌సుభాగ్ సింగ్ ప్రతిపాదనపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ కేంద్ర ప్రభుత్వం గోధుమలను మాత్రమే దిగుమతి చేసుకోగలదు గాని, బియ్యాన్ని దిగుమతి చేసుకోగల స్థితిలో లేదని ప్రకటించారు. బియ్యం కావలసిన రాష్ట్రాలకు బియ్యం లభించేచేయడం గురించి కేంద్ర ప్రభుత్వం వివిధమైన హామీలు ఇవ్వలేదనికూడా వీరు స్పష్టం చేశారు. తరుగు రాష్ట్రాల్లోనే గాక, మిగులు రాష్ట్రాల్లోనూ బియ్యం ధరలు తిరిగి పెరగడానికి శ్రీ జైన్ చేసిన ఈ ఒక్క ప్రకటన చాలును.

ధరలను అదుపులో వుంచి ఒక స్థాయిలో నాటిని స్థిరపరచడానికి కేంద్రప్రభుత్వం ఆహార ధాన్యాల నిల్వలను వృద్ధిచేయాలని శ్రీ అశోక్ మెహతాసంఘం సూచించింది. కేంద్రప్రభుత్వాలో చదవకూడా ఇంచుమించు ఇదే విధంగా వున్నది. ధరలు పెరిగే సూచనలు కన్పించగానే ప్రభుత్వపరంగా వున్న ధాన్యాన్ని దాళదుకాణాల ద్వారా విక్రయానికి పంపిణీచేయడం ఇంత వరకూ ప్రభుత్వ విధానంగా ఉంటున్నది. బర్మాలో పంటలు దెబ్బ తిన్నందువల్ల ఆ దేశం నుంచి బియ్యం తెప్పించడానికి ఆశకాశం లేదని, బియ్యం వాడుతూవున్న రాష్ట్రాల్లో బియ్యం వాడకాన్ని కొంత తగ్గించి గోధుమ వాడకాన్ని కొంత ఎక్కువగా ప్రోత్సహించాలని శ్రీ జైన్ సూచించారు. ఈ కార్యక్రమం ఫలప్రదమౌతున్నట్లు కూడా ఆహారశాఖా మంత్రి అన్నారు.

దేశ ఆహార పరిస్థితి తిరిగి విషమించే సూచనలు కన్పిస్తున్నవి. పంటలు అభివృద్ధి చెందినప్పటికీనీ ఆహార ధాన్యాల కొరత తీరనేలేదు. అధికాహార ధాన్యోత్పత్తి కార్యక్రమాలు అంతగా ఫలించలేదు. గోధుమలను అధికంగాదిగుమతి చేయడం వల్ల ఆహారి ధాన్యాల కొరత పూర్తిగాతీరదు. బియ్యానికి అ

పాటుపడినప్రాంతాలవారు, ఒకేసారి గోధుమ వాడకానికి ఇష్టపడినప్పటికీనీ ఆహార పదార్థాలలో వచ్చిన మార్పులకు అలవాటు కావడం శారీరక స్థితిలో కలిగే మార్పులను సహించడం అంత సులభంగాదు. కేంద్ర ప్రభుత్వం గోధుమలను అధికంగా దిగుమతి చేసుకోవడంతో ఆహారధాన్యాలు సమృద్ధిగా లభించగలవని సంతృప్తిచెందక, పరిధాన్యం ఉత్పత్తిని అధికం చేయడానికి ప్రయోజనకరమైన కార్యక్రమాన్ని అమలు చేయవలసి వుంటుంది.

ఉత్తర ఆఫ్రికాలో ఫ్రాన్స్‌స్థానం

గెయిలార్డ్, మాక్మిలన్ సంయుక్త ప్రకటన

పారిస్, నవంబరు 26: ఫ్రెంచి ప్రధాని శ్రీ ఫెలిక్స్ గెయిలార్డ్, బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ పారిస్‌లో జరిపిన సంభాషణలు తమకోరిక నెరవేర్చుతుందని సంభాషణలు ముగిసినతరువాత ఉభయులు సంయుక్తంగా చేసిన ప్రకటనలో ఇలా ఉన్నది: "ఫ్రాన్స్, బ్రిటన్ దేశాల బలమత్వం దృష్ట్యా, ఉత్తర ఆఫ్రికాలో తమపరిధిలోనున్న ప్రత్యేకమైన బాధ్యతలను ఫ్రాన్స్ ఇకముందుకూడా నిర్వర్తించాలని ఉభయ ప్రధానమంత్రులు అంగీకరించారు. ఫ్రాన్స్ చాలాకాలంగా ఉత్తర ఆఫ్రికాలో ప్రముఖస్థానం అలంకరిస్తున్నది. ఆ ప్రాంతంలో తమపరిధిలోనున్న ప్రత్యేకమైన బాధ్యతలను నిర్వర్తించడానికి ఫ్రాన్స్ ఇకముందుకూడా నిర్వర్తించాలని ఉభయ ప్రధానమంత్రులు అంగీకరించారు. ఫ్రాన్స్ చాలాకాలంగా ఉత్తర ఆఫ్రికాలో ప్రముఖస్థానం అలంకరిస్తున్నది. ఆ ప్రాంతంలో తమపరిధిలోనున్న ప్రత్యేకమైన బాధ్యతలను నిర్వర్తించడానికి ఫ్రాన్స్ ఇకముందుకూడా నిర్వర్తించాలని ఉభయ ప్రధానమంత్రులు అంగీకరించారు. ఈ సందర్భంలో ఉభయదేశాల మధ్య సంప్రతింపులు ఇంకా కొనసాగుతున్నవి."

ట్యునీషియాకు అయుధాలు సరఫరా చేసే విషయంలో ఫ్రాన్స్, బ్రిటన్‌ల మధ్య ఏర్పడిన విభేదాలు తొలగించే ప్రయత్నంలో శ్రీ గెయిలార్డ్, శ్రీ మాక్మిలన్ నేడు తిరిగి సమావేశమై సంభాషణలు జరిపారు. సమావేశం మూడుగంటలపాటు జరిగినది. సాయంకాలం 6.30 గంటలకు సంభాషణలు ముగిసినవి.

సంభాషణ సఫలం

మా సంభాషణలు సఫలమైనవని మా ప్రకటనబట్టి మీరు తెలుసుకొనవచ్చునని శ్రీ మాక్మిలన్ పత్రికా విలేకరులతో చెప్పారు.

శ్రీ మాక్మిలన్ ఇంకా ఇలాచెప్పారు "అనుకూలమైన వాతావరణంలో సంభాషణలుజరిపాము. చాలా అభివృద్ధి సాధించాము. సమస్యలన్నింటికీ ఇకముందు కూడా కొన్ని సమస్యలు ఉంటాయి. ప్రధానమైన సిద్ధాంతాలపై అంగీకారం కుదరడం ముఖ్యమైనది. ఈ సంభాషణలు సఫలమైనవని నేను శ్రీ గెయిలార్డ్ కూడా అంగీకరించగలరు. ఇది మా దేశాల స్నేహానికి మంచిది."

పారిస్ నుంచి లండన్‌కు బయలుదేరి వెళ్ళేముందు విమాన శ్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ "ఒడంబడిక కుదిరినదనే సంతృప్తితో" తిరిగి వస్తున్నట్లు శ్రీ మాక్మిలన్ వ్యాఖ్యానించారు.

లండన్‌కు తిరిగి రాక

లండన్, నవంబరు 26: ఫ్రెంచి ప్రధానితో సంభాషణలు జరిపి బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ పారిస్ నుంచి నేడు ఇక్కడికి తిరిగి వచ్చారు.

కాశ్మీర్ సమస్యపై మండలి చర్చ

తెరచాటు ప్రయత్నాలు కొంత ఫలించాయట

న్యూయార్క్, నవంబరు 26: భద్రతామండలి రేపు సమావేశమై, కాశ్మీర్ సమస్యపై చర్చ కొనసాగిస్తుందని, తెరచాటి అధికార ప్రకటన వెలువడింది.

కాశ్మీర్ సమస్యపై, విభిన్నాభిప్రాయాలను సమన్వయించడానికి తెరచాటున జరిగిన ప్రయత్నాలు కొంతమటుకు ఫలించాయని, అందుకే మండలి రేపు మళ్ళ సమావేశమవుతోందని అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు.

ఐదు రాజ్యాల తీర్మానంపై పోలియట్ విటోకు అవకాశం లేకుండా చేయాలని, ఏదో రకంగా తీర్మానం నూర్చాలని ఈ తెరచాటు ప్రయత్నాల ఉద్దేశం. ఈ సమాలోచనలలో అమెరికా మొక్కుబడి శ్రద్ధ తీసుకొంటున్నదట.

ఈజిప్టు జెక్ సహాయం

కైరో, నవంబరు 26: ఈజిప్టులో పరిశ్రమల అభివృద్ధికి జెకోస్లావేకియా 200 లక్షల పౌనులు సహాయంగా ఇవ్వడలచినదనూట నిజమేనని, కైరో వార్తా పత్రిక ధృవీకరించింది.

శ్రీశైలంలో సత్రాల ఏర్పాటుకు అవకాశం

నిధి పోగుచేయడానికి కృషి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

మార్కాపురం, నవంబరు 25 "శ్రీశైల క్షేత్రంలో యాత్రికుల సౌకర్యార్థం, సత్రాలు ఏర్పాటు కానున్నాయి. ఆర్యవైశ్య సంఘం ఒక లక్ష ఖర్చుతో ఒక సత్రమూ, వీరశైవ సంఘం ఇంకొక సత్రమూ కట్టిస్తామంటున్నారు. మైసూరు దివాన్‌గా పనిచేసిన ఒక ప్రముఖుడు మరో సత్రం కట్టించే ఏర్పాటు చేస్తామని అంటున్నారు" అని దేవాదాయ శాఖ కమీషనరు శ్రీ పైడి లక్ష్మయ్య నిన్న శ్రీశైలం రథోత్సవ ప్రారంభోత్సవంలో చెప్పుకొచ్చారు.

మార్కాపురం ఉన్నత పాఠశాల విద్యార్థి పార్థసారథి, విద్యార్థిని పద్మరాజ నృత్యముతో సభ ప్రారంభమైనది. సభకు తన ప్రముఖులు హాజరైనారు: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, మంత్రి శ్రీ కొణిజేటి రోశయ్య, మంత్రి శ్రీ పిడతల సాయిరెడ్డి, మాజీమంత్రులు పోలా శూర్వీ నీలకంఠారెడ్డి, కందుల ఓబుళరెడ్డి, కాసర్ల సభ్యులు చామర్తి అయ్యప్పరెడ్డి, పక్కీర్ వెంకటయ్య, చింతలపాటి పెద్దిమార్పిరెడ్డి, పెండేకంటి వెంకటసుబ్బయ్య, చెరుకూరి శ్రీరెడ్డి, కొర్రపాటి కాశులింగారెడ్డి, పిడతల రంగారెడ్డి, విజయభాస్కరరెడ్డిగారలు, నిడర్తి వెంకటసుబ్బయ్య, మద్దిశెట్టి దర్శనం, తెల్లాపల్లి జాలయ్య, రమణార్లశాఖ ప్రధాన ఇంజనీరు శ్రీ ఎన్ దురానీ, సూపరింటెండింగ్ ఇంజనీరు రొక్కం రామమోహనరావు, దివిజనల్ ఇంజనీరు బసవపున్నయ్య, తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహకాధికారి కొలిశెట్టి అప్పారావు, జోగప్ప, పేదా రామయ్య, దేవాదాయ కమీషనరు శ్రీ పైడి లక్ష్మయ్య, కరెక్టరు పి సీ జే మన్సు, ప్రజా రోగ్య శాఖ ఉద్యోగి చామర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి పరిసీలకులు, జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ కొణిజేటి రోశయ్య, మూలాని పోతప్ప, సుద్దూరి సుబ్బారెడ్డిగారలు.

ఆంధ్ర, మైసూరు ముఖ్యమంత్రులు సభాంగణమునకు ముమ్మరితమైనూరేగింపుతో రాగానే ప్రజా సమూహాలు హర్షధ్వానాలు చేసి కరతాళధ్వనులు చేశారు కాగా సంతోషించారు.

రోశయ్య సంధ్యాయతి అధ్యక్షులు శ్రీ వెంకటసుబ్బయ్య సంధ్యాయతి పతాకము ఉభయ ముఖ్యమంత్రులకు, స్థానికపరిపాలనామంత్రికి, ఆంధ్ర కాంగ్రెసుఅధ్యక్షులకు సన్మానపత్రము సమర్పించుచూ వారు స్వాతంత్ర్య సమరమున చేసిన త్యాగములను ప్రశంసించారు. ప్రజలకు వారు ఇతోధికంగా సేవ చేయాలని భగవంతుని ప్రార్థించారు వారు దీర్ఘాయుష్కులై ప్రజల పక్షాన నూడా స్వాగతిపత్రం సమర్పించారు.

"ఆంధ్రప్రదేశ్ రహదార్లశాఖ ప్రధాన ఇంజనీరు శ్రీ ఎన్ దురానీ శ్రీశైలం-దోర్నాల రహదారి ప్రారంభించవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని కోరారు. రహదారిపై మూర్గమువారు వెలుపురాళ్లు మైళ్లలోనూ, మెట్రిక్ పద్ధతిలోనూగూడా ఉన్నదని చెప్పారు త్వరలోనే ఈ రహదారి కూడ చెయ్యబోతున్నామన్నారు సభ జయప్రదంగానాలని ఆంధ్రప్రదేశ్ గవర్నరు మద్రాసు గవర్నరు ప్రభృతులు సందేశాలు పంపారని తెలిపారు.

శుభదినం

దేవాదాయ మంత్రాయ కమీషనరు శ్రీ పైడి లక్ష్మయ్య ఇల్లా చెప్పారు: "నేడు చాలా శుభదినము శ్రీశైలక్షేత్ర జీర్ణోద్ధారణ చరిత్రలో మహత్తరాధ్యాయము ప్రారంభమైనది ఈ పనిపట్ల మీరు ప్రదర్శించిన ఉత్సాహము, ప్రోత్సాహము ఉల్లాసము నిరంతరము ఉండగలదని ఆశించుచున్నాను తుంగభద్ర, కృష్ణానదులు సంగమేశ్వరమువద్ద కలసి మనోహర దృశ్యముగా ఉన్నవంటే ఆంధ్ర, మైసూరు ముఖ్యమంత్రుల సమ్మేళనము అటులనే అపూర్వమైనది శ్రీశైల మునకు మరల మంచి రోజులు రాగలవు క్షేత్రారంలో కంగనీళ్ళు త్రాగితే కొత్తుం వస్తుంది కాశీలో ఉన్నే కొత్తుం వస్తుంది శ్రీశైల శిఖరం చూస్తే పుణ్యజన్మ కలగదన్నారు అందువల్ల కాశ్మీరు నుంచి, కన్యాకుమారివరకూ ఎందరో యాత్రికులు విక్కడకు వస్తున్నారు మైసూరు, మందరి, మేడు, శ్రీశైలం లింగములను స్మరించినంతనే మాత్రమున నూడా పాప జాళినమని మన పెద్దలు చెప్పినారు"

"అయితే వేల సంవత్సరాల క్రితం స్కాంధపురాణములో శ్రీశైల ప్రస్తావన ఉన్నది కృత, త్రేత, ద్వాపర, కలియుగములలో గూడా ఇది ప్రసిద్ధమైన నగరముగా విరాజిల్లినది నేటి శ్రీగిరి మహాలింగం శివాలింగితం" అని శంకరాచార్యులు బాగు అన్నారు సంధ్యారంధ్ర విజృంభితం కృత సిద్ధ స్థానాంతరాధిష్ఠితం, సత్రేమ ధ్రువ రాధి రామమనస్కృత్, సద్యాసాజాతోభితం, భోగంద్రాధిరణం, పమస్త సుమనః పుణ్యాం సజానిమ్మతం" అన్నారు నాగార్జునాచార్యులు ఇక్కడ మహాగ్రంథాలయాలను స్థాపించారు హరిహర దేవరాయలు, రుద్రదేవుడు, మున్నగువారు ఇక్కడి మండపాలు నిర్మించారు. వారు కాంతి లింగప్ప ఇక్కడ మండపాల నిర్మాణం చేశారు తాపాలు ఆశాంతి లింగప్ప నిజలింగప్పగా అవతరించారు. (నవ్వు) వారు తప్పక శీర్ణ ఆలయ ఉద్ధరణకు తోడ్పడగలరు పాల్కురికి సోమనాథుడు దిక్కుదివాడు పండితారాధ్యుల పేరుమ ఇక్కడే చదివినది"

"పూర్వము యాత్రికులు 'చేదుకోల్లన్నా' అని ఎన్నో అవసరపడ్డారు చాలా కష్టపడి కొండకు వచ్చేవారు అనవేమారెడ్డి పూజాశిఖరంకు మెట్లు కట్టించారు మరి రోడ్డు కట్టించేగారవరకు మన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి గారికే దక్కింది వారి యత్నకాయం ఆంధ్ర తాత్కాలిక నిలిచినది శిఖరాలే గోపురం, ప్రకాశరుద్రుని గోపురం నిలచినటుల సంజీవరెడ్డి కన్నా శాశ్వతంగా నిలచిపోతుంది తిరుపతికి ఆటులకేక్షపడి పోతూండగా అక్కడ రక్షాబంధ్ర అరులతులు ఆదాయం, 52 లక్షలకు పెరిగినది శ్రీ వెంకటేశ్వరుడు కోసం శ్రీ మల్లిఖార్జునుడు కోసం ఆయన సర్వ సంపన్నుడు ఈయన యోగి ప్రకాశరు ద్రుడు 70 ఉన్నవు ఇప్పుడు ఏడుపోయి మన్నవు, కూడ్యం మిగిలినది. ఇప్పుడు అర్చకాదులకు అసూయా తగు సౌకర్యాలు లేవు వెంకటేశ్వరుడు పట్టుపీతాంబరాలు కట్టుం చే ఈయన చర్మాంబరధారి ఆయనకు గరుడధ్వజంఉంటే ఈయనకు వృషభధ్వజం ఏర్పరచాము. ఆ దేవస్థానం వారు ఇచ్చిన బస్సులో ఇక్కడనుంచి కొండకు 3 రూపాయిలు టికెట్ ప్రయాణసౌకర్యం ఏర్పరచాము కొండపై పోజనశాల ఆహారశాల పెట్టాము యాత్రికులకు కష్టాలులేకుండా వస్తువులు కొనాలం పెట్టాము. శ్రీ మల్లిఖార్జునుడు భిక్షాధికారి. ఇప్పుడు భిక్షు అడుగుతున్నారు ఇంతకరకు 40 వేలు పోగుచేశాము. ఆనంద పురం ప్రజలనుంచి లక్ష దేవాలయానికి పోగుచేయవలిచాము. గుంటూరు మండలం వారు కాళ్లు లక్షలివ్వాలి కర్నూలు వారు రెండు లక్షలు ఇవ్వాలి మిగతా మండలాలు అల్లాగే పనిచేయాలి చెయ్యాలి"

"రహదార్లశాఖ ప్రధాన ఇంజనీరు దురానీ, సూపరింటెండింగ్ ఇంజనీరు రొక్కం రామమోహనరావు ఇరువురు పున్నయ్య చాలా ప్రశంసనీయంగా రహదారి పూర్తిచేశారు. అర్థనైపుణ్యాలు లక్షపెట్టి ఒక సత్రమును, వీరశైవులు ఒక సత్రమును కట్టిస్తామంటున్నారు మైసూరు మహారాజావారి పారమైసూరు ముఖ్యమంత్రి ఒక సత్రం కట్టించేటట్లు చెప్పారని ఆశిస్తున్నాను. శ్రీశైలం అన్ని పౌకర్యాలుగల యాత్రాస్థలంగా కావాలని కోరుకున్నాను రహదారి వేసినందుకు భక్తులందరి పక్షాన కృతజ్ఞత తెలుపుతున్నాను.

తర్వాత శ్రీ సంజీవరెడ్డి పృథ్వీధ్వజాన్ని ఆవిష్కరించి, రథోత్సవ ప్రారంభోత్సవం చేశారు కొబ్బరికాయ కొట్టి మంత్రోక్తంగా హారతి ఇచ్చారు

ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ఇల్లా చెప్పారు "అక్కయ్యగారు శ్రీ త్రిస్థితిని గూర్చి శ్లోకాలతో సహితంగా వివరంగా చెప్పారు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ్డాక డబ్బులేక ప్రారంభించిన పనులలో ఇది ఒకటి మూడు కోట్ల లోటులో బడ్జెటు ఉండగా 20 లక్షల ఈ రహదారి ప్రారంభించాము. రహదారి లేకపోతే భక్తి ఉన్నా నేను పడిచచ్చి వచ్చి దేవుణ్ణి చూడలేకపోయాను ఎల్లా అయినా నా బోటి వారికోసం ఈ రహదారి వేయించాలనుకున్నాను రహదారి పడినది అంటే ఇంక అలయ జీర్ణోద్ధారణ బాగా జరుగుతుంది. పేదజల్లా అనంతపురమే లక్షఇస్తే ఇతరజిల్లాలు బాగా ఇవ్వవచ్చు

ఈ పథకమువచ్చిన గుంటూరుజిల్లావారే జాలా లక్షలు ఇవ్వవచ్చు ప్రభుత్వానికి పన్నులు ఎగగొట్టినవారు దేవుడికి పెంకుట్లాలు ఎగగొట్టరు అక్షపైగా ఉన్నవారు దేవుడికి ఇంత ముడుపు చెల్లించకపోతే ప్రమాదం అని ఒక భోర్డు ఉంటే బాగుండును ఏమైతేనేం లక్ష్మయ్యగారి కృషివల్ల కొండపై ప్రశంసనీయంగా భవన నిర్మాణం జరుగుతోంది అది జయప్రదంగావాలని కోరుతున్నాను"

"ఈ రహదారిపై బస్సు ప్రయాణ సౌకర్యం ప్రారంభించాలని నిజలింగప్పను కోరగా ఆయన అంగీకరించినందుకు హృదయపూర్వకాలు చెలుగుతున్నాను త్వరగా ఈ పని పూర్తిచేసినందుకు ఉద్యోగులను అభినందిస్తున్నాను. డిసెంబరు 24 న కృష్ణదగిర విజయవాడిపద్ద వంతెన మన ప్రారంభిస్తున్నాము 8కోట్ల ఖర్చుతో అది ఎంతో ఉపయోగకరం కాగలదు అప్పుడు పుణ్యాదురాళ్ళు చేరాలని అప్పుడు పోస్యంచేసినవారు ఇప్పుడు ప్రారంభోత్సవాలు చేస్తున్నారు తుపాకుల చేబట్టి రాజ్యం చెయ్యదలచలేదు ప్రజల సౌకర్యంకోసం అనేక పనులు అప్పుచేసి అయినా జరపదలిచాము ప్రజా పనులకోసం ఎందుకైనా అవసరం ఢిల్లీ నుంచి డబ్బు వచ్చి ఉండవచ్చు అరడజను ఇంజనీర్లు ఉండవచ్చు యీ రహస్యాలే యత్నాలు పాటుపడ్డ వేలకొద్ది మూలీలను అభినందిస్తున్నాను వారు శివుడి సేవచేశారు దేవుడి ఆశీర్వాదము వారికి బాగా ఉండగలదని ఆశిస్తున్నాను"

"మనకు ఆంధ్రప్రదేశ్ విశాలమవడంతో, మన బాధ్యతలు, కష్టాలు పెద్దవైనవి ఎన్నికష్టాలున్నా మీ సేవకు అవకాలు ఉంటే అవి కష్టాలు కావు ఈ ప్రారంభోత్సవ అవకాశం శ్రీ మల్లికార్జునుడు వారికిచ్చినందుకు మనస్కారాలు చెబుతున్నాను వారు ఇటువంటి పనులు ఇంకా అధికంగా చేయడానికి భగవంతుడు తన శక్తి, సామర్థ్యము ఇవ్వగలరని ఆశిస్తున్నాను"

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ఇల్లా చెప్పారు: "మనమధురాలా సుందరమైన స్థలంలో సంతోషంగా సమావేశమయ్యాము ఈ కొండలు, ఈ అడవులు మనస్సునకు ఎంతో ఉల్లాసాన్ని కల్గించినవి ఇక మీ సుందరవదనాలను, సంతోషముఖాలను చూస్తే మరీ సంతోషంగాఉన్నది. మన దేవుళ్ళు తెలివైనవారు శివుడు ఈ కొండను, శ్రీ విష్ణువు తిరుపతిలో తన నివాసాన్ని ఎన్నుకున్నారు భార్యలను విడిచిలను వారితో సుఖంగా గడపడానికి బ్రహ్మ వారి ఆనందాన్ని చూడటానికి మనం వెళ్లాలి.

వారి ఆశీర్వచనం మనకు కావాలి మనకు సుఖాన్ని ఇస్తారు. కొన్నాళ్లి క్రితంవరకు అది లభించలేదు తిరుపతి దేవుడుముందురథోత్సవాలుంచుకున్నాడు ఇవాళ ఈయన వేయించుకున్నాడు ఇవాళ నేను బస్సుప్రయాణం ప్రారంభిస్తున్నందుకు నాతోపాటు మీరు కూడ పాల్గొన్నారు మీ కార్యాలయాలలో అక్కడకు వెళ్లి వారి ఆశీర్వాదాలు అందండి. ముఖ్యమంత్రి, స్థానికమంత్రి మరి సమీపంగా వచ్చారు నేను జాతీయ సంగతి అనుకుంటున్నాను ఈ దంపతులకు ఆ భగవంతుడు ఆయురారోగ్య భాగ్యాలను ఇచ్చునాగ"

"దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ పెద్దజిల్లా పెద్దప్రాంతం కలది అక్కడ ని సహజమంపదగలది మీరు పెద్దవాళ్ళు గొప్పవారు. మీకు గొప్పవాడైన ముఖ్యమంత్రి వున్నాడు మీ అభ్యుదయానికి వారు చేస్తున్న కృషిని నేను ఎంతో ప్రశంసిస్తూ ఉన్నాను"

"నా జీవితమంతలో విమర్శకుడిగా ఉన్నాను. ఇప్పుడు విమర్శకుడిగా మీఅభ్యుదయాన్ని పరిశీలిస్తూనాసంజీవ రెడ్డి, వారి మిత్రులు అత్యుత్తమంగా పరిపాలన సాగిస్తున్నారనీ, సంతోషిస్తున్నాను. వారిని వారిసహచరులను అభినందిస్తున్నాను ముఖ్యంగా ఆంధ్ర ప్రజల అదృష్టానికి వారిని అభినందిస్తున్నాను"

"ఆంధ్ర మంత్రివర్గం మంచి రహదారుల నిర్మాణ ప్రాధాన్యాన్ని గుర్తించింది మన అభివృద్ధిమార్గానికి ఆటంకం మంచి మార్గాలు లేకపోవడం ఇప్పుడు ఆంధ్ర మంత్రిమండలి పాటించిన తీరుపై నిర్మాణానికి అభినందిస్తున్నాను."

"లక్ష్మయ్యగారు ఉత్సాహి పాలనపరులు వారు, సంజీవరెడ్డి శ్రీశైలానికి సన్నిధి రమ్మన్నారు. కాగా కోరగా నేను ఎట్లా నిరాకరించగలను? సంజీవరెడ్డి ఎన్నాళ్లుగానో మీ ప్రజల సహకారులు మూఇద్దరి ఆదర్శాల కార్యక్రమము ఒకటే లక్ష్మయ్యగారు మా జిలాకు అల్లుడు. వారు కోరినప్పుడు కాదనలేకపోయాను ఇవాళ ఇక్కడకు రావడానికి మల్లికార్జునుడు కటాక్షించినందుకు సంతోషిస్తున్నాను ఇతోధికంగా యాత్రికులు శ్రీశైలం రాగలరని ఆశిస్తున్నాను"

"స్వేచ్ఛ, స్వతంత్రం పొందిన ఏడాది నిత్యం పేదగా ఉండకూడదు మనం కట్టిగా కృషిచేయాలి భగవంతుడైన భక్తులు ఈ దేవుణ్ణి భాగ్యవంతుని చెయ్యాలి కలియుగంలో ఉండడం పాపగాదు పుణ్యమే ఇప్పుడే మనం రాజకీయ స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నాము మనతోపాటు మన దేవుణ్ణి భాగ్యవంతుణ్ణి చేద్దాము అయిన ఇక భిక్షాధికారిగా పోరాదు మనమే మనకాళ్లపై నిలబడ్డాము ఈ రహస్తా జయప్రదంగా వేసినందుకు రహదారి శాఖను అభినందిస్తున్నాను మనం అదేవుని చూద్దాం అయిన ఆశీస్సులు పొందుదాం మీ అదరానికి కృతజ్ఞత తెలుపుతున్నాను"

అనంతరం మైసూరు ముఖ్యమంత్రి మొదటి బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు శ్రీదు రాసీ బస్సు నడిపారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సంజీవరెడ్డి, మైసూరు ముఖ్యమంత్రి నిజలింగప్పముందు సీట్లలో కూర్చున్నారు. శ్రీ లక్ష్మయ్య టిక్కెట్లు అమ్మారు సత్యనారాయణరాజు, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, సీతారామరెడ్డి ప్రభృతులు రెండేసి రూపాయలు పెట్టి టిక్కెట్టుకొని ఒకమైలు ప్రయాణంచేసి కార్లలో కొండపైకివెళ్ళారు

ఆలయ దృశ్యాలవద్ద కొంతసేపు ముఖ్యమంత్రులు బృందం కాలం గడిపి ఆ ప్రకృతి రమణీయ దృశ్యానికి ముగ్ధులయ్యారు

